

(మన్నించాలి! కథకుడు ఈ కథలోలేవని చెప్పినవాటిని మీ కందించేందుకు ప్రయత్నించాను——చిత్రకారుడు)

# కావలసిన కథ

శివల జగన్నాధరావు

[ ఈ కథలో వినీలాకాశం, నెలరే ·, తారకలూ వుండవు! విచిత్ర వివాహాలూ - విహారాలూ, వియోగాలూ, విషాదాంతం వుండవుగా కుండవు! ·ర్ఘంగా నిట్టూర్చడాలూ - శూన్యంలోకి చూడటాలూ, భారంగా కదిలిపోవడాలూ వుండవెంతమాత్రం వుండః అంచేత, ఈ కథ చాలా మంది పాఠకులకి నచ్చకపోతే, నన్ను తిట్టుకోవచ్చు! నచ్చిన వాళ్ళు బావుందనొ ్చ! ఏమన్నా నాకు ఫర్వాలేదు!! - రచయిత. ]

నాకు తెల్సిన విశాఖపట్నంలో అదో ప్రాంతం.

రాత్రి పదిగంటలకి దగ్గర....

వూరికొ్కంచెం దూరంగా ఆ మధ్యనే కట్టిన సినీమాహాలు ఫస్ట్‌షో విడిచారు.

వాళ్ళల్లో నేనూ వున్నాను. గబగబ నడిచిపోతూ ఆగాను.

నన్నాపింది ఆ స్థలంలో ఆడపిల్ల కాదు; అందచందాలు కాదు....

ఓ వ్యాను. అప్పుడే వచ్చి ఆగిందక్కడ. అందులోంచి దుముకుతోన్న మేకలు, మందలు మందలుగా కూడుతున్నాయి.

అవి అక్కడికి ఎందుకు తీసుకురాబడినాయో, ఏమిటో, గ్రహించాక నేను అలా కాస్సేపు నిలబడిపోయాను- నాలోని 'రైటరు' ఆ మేకల్లో ఓమేకగా మారి వాటిల్లో కలిసిపోయాడు.......

* * *

'అబ్బా! ఇక్కడ ఎన్ని పచ్చటి మొక్కలున్నాయో! మనవాళ్ళందరూ ఆ కదిలే దాంట్లోంచి దిగిపోయారే! అందరం కల్సి

ఇక్కడ పెరిగిన మొక్కలన్నీ హా ంగా తినేద్దామా? ఏమర్రా?....'

'ఏం తిండ(వో! మనల్ని తీసొక్క ్చిన వాడు, చూడు! నన్ను చేత్తో ఒక్క ేపు తోఫేసాడు! ముందు కాలు విరిగి ియి వట్టుందే!'

'వెధవది! ఒక్కకాలు విరిగిపోయి దని ఏడుస్తావే(విచే. వెర్రిదానా! రేపి ద్దు న్నయ్యేవరికి మవ్వే వుండకుండా పోత ు!

'అమ్మో! అలా అంటావే(విచే!! ందు కలా అంటున్నావు? నన్నెవరు చంపు రే? చెప్పవే, అత్తా!'

'ఒక్క మవ్వేవి(చే!....మనందరి పనీ గోవిందాయేనే! అందుకే ఇప్పుడే ద ికిన కాటికి తిండి తిన్దాం! రండి!!'

'బాబోయ్! అవల్నావేం అంటున వో నాకు బోధవట్టం లేదే! సరిగ్గా చెప్పవూ'

వాకు వ వ్వొ చ్చిం ది. చెవుల ంచి నవ్వాను.

'చెవితే మీరు ఇప్పుడే ఛస్తారే( ?!' అన్నాను. వా చుట్టాలంతా బెంగగా, భ ంగా నా చుట్టూ చేరిపోయారు. వాళ్ళందరి ళ్ళ ల్లోంచీ వెలువడుతోన్న ఒక భయానక ం ఆ వ్థలమంతటా గాల్లో జాలిగా పర ం టోంది!

చెప్పటం మొదలుపెట్టాను.

"నేవిదంతా చెప్పే ముందర ్కో సందేహం రావొచ్చును! అసలు మనం రేపు తెల్లారేవరికి వచ్చిపోతా(వని నీకెలా తెల ు?' అవి అడుగుదామనుకుంటున్నారు గదు ...

"నేను అవలు గతసారి ఇక్కడికి ుకు వచ్చిన మనవాళ్ళ మరో గుంపులోనే న్నా వర్రా!! అయితే నా అదృష్టం ఒక్క ేజు వాయిదా పడింది! తప్పించేసుక్కున్నాను. మన వాళ్ళు మనుషుల చేతుల్లో ఛస్తోండడ( నా కళ్ళారా చూసి!! పారిపోయా....కాని ిరికి పోయాను తర్వాత మనుషులికే! ము లాళ్ళకే!! వాళ్ళు నన్ను గట్టిగా ధిం చేసారు. ఇదిగో! ఇవాళ మాత్రం నాకు వు తప్పవివరే!!"

ఆపాను.

ఏడుస్తున్నారు, నా చుట్టాలు!!

వాళ్ళ ఏడుపు ఆ చోటంతా చిత్రంగా ్వని స్తోంది. అది గుండెలు వున్న వాళ్ళ తే గుండెల్ని పిండుతుంది. లేకపోతే లేదు .... వ్చు! నేనేం చేయగల్ను!! నేను జంత ునే



గాని క్రూరజంతువుని కాదుగదా!! కనక మనుషుల క్రూరత్వాన్ని అణచలేను. మరి!!

నా వాళ్ళని సముదాయించాలి! అందుకని వాళ్ళని మరిపించాలి! కథల్లో మనుషులు మనుషుల్నే మరిపిస్తార్ట! నేనూ ఆ పనే చేసాను........

"ఏడవకండర్రా! ఇలా చూడండి!"

అందరూ నావేపు చూశారు.

"ఏడవనంటే మీకో మాంచి కథ చెబుతాను!" అన్నాను గుండెల్లోంచి మూతిమీదికి బలవంతంగా నవ్వుని తెచ్చుకుని.

"ఏడవం! ఏడవం! చెప్పు చెప్పు!" అన్నారు నా చుట్టాలు.

"ఏం కథ? ఎవరి కథ?" అడిగారు కొందరు.

"మనుషుల్దా? ఛీ! అయితే మాకొద్దు" న్నారు కొందరు.

"మనదే, మనదేనర్రా...." అంటే అప్పుడు తలలూపారు.

"మనం అసలు మనకోసం పుట్టలేదర్రా! ఆ సంగతి మీకు తెల్సా? అంటే మనం మన అవసరాల కోసం, స్వార్థంకోసం పుట్టలేదు! మన పుట్టుక మరొకరికోసం! మనం పీల్చే గాలి మరొకరి కోసం! మనం తినే ప్రతీ మొక్కా, ఆకూ ఇంకోళ్ళ కోసం! మనం త్రాగే నీరు....మనలో వున్న ప్రతి ఎముకా, మాంసమూ, రక్తమూ, శరీరం యావత్తూ మరొకరి కోసం!! అంటే మరొకరు మనల్ని తిండానికి మనం తిండి తినాలి! ఇంకొకరు పెరగడానికి మనం పెరగాలి!...."

"ఇది కథా?" అడిగారు నా చుట్టాలు కొందరు విసుగ్గా.

"ఆ(.. మన కథని చెప్పాను గదర్రా?"

''ఏడిసినట్టుంది'' అని పారిపోబోయి. లాభం లేక చచ్చినట్టూ వచ్చి ఆలకించసాగారు మళ్ళా!

"పరోపకారం కోసం మన శరీరం అనుకుని తృప్తిపడాలర్రా, మనం! మనం ఇంకోళ్ళకి పనికొస్తే అందువల్ల మనకి పుణ్యం రాదూ? ఏం?"

''చావొస్తుంది'' అన్నారిద్దరు కొమ్ములు విసరబోతూ, కోపంగా.

"ఏం చేస్తావర్రా? మనం సాధువులం! నెత్తురు కళ్ళ చూసేవాళ్ళం అయితే భయపడక్కర్లేదు....అది తెలిసే మనల్ని నిర్దాక్షిణ్యంగా మట్టుబెట్టేస్తున్నారు! ఓవేళ మనలో ఏ ఇద్దరో కొమ్ములున్నాయని కోపంతో ఎదురించబోయినా అణిచేస్తున్నారు! మనం ఎలాగూ ఈ మనుషుల్తో సాల్లేము!!...." హింస, క్రౌర్యం మనజాతి సహజగుణం కాదుగదా?

"అయితే మనందర్నీ చంపేస్తారా?'' అడిగాడో బంధు భయంతో పిడచగట్టుకుపోతూ!

"ఆ(.... అదిగో ఆ పాకలున్నాయ్! అక్కడ మనల్ని టకటక కత్తులు పెట్టి నరికేస్తారు....మన మాంసం వూళ్ళో మాంసం కొట్లకీ, హోటళ్ళకీ వాటికీ ఇచ్చేస్తారు...."

"హా కేం బుద్ధో!! మే(!'' అని మావాళ్ళ ఏడుపు!!

మా వాళ్ళ మధ్య నా కబుర్లతో, మా




ఏడుపుతో ఎంత సమయం గడిచిపోయిం తెలీలేదు.

మమ్మల్ని అదలిస్తూ, కేకలేస్తూ మ షులు మా చుట్టూ మూగేరు. వాళ్ళు తో తోంచే చచ్చినట్టూ (చావడానికింక చచ్చిన వెళ్ళాలి!) బైల్దేరేం.

ఒకరూ, ఒకరూ....

ఇద్దరూ....ముగ్గురూ....

టక్ టకా....టకాటక్ టకా....ఎగిరి పోతున్నాయ్ మావాళ్ళ తలకాయలు. అరుపు!! అంతే!! చివ్వుమంటూ నెత్తురు. ఓపక్కన గబగబా తోలు వలిచేస్తున్నా అవయవాలు ఏరి వుంచుతున్నారు!

నా వొంతు వచ్చేస్తుంది! ఇంకెంతసే

నా ఆయుర్దాయం అయిపోతోంది!!

నేను కళ్ళు మూసుకున్నాను. నా మన సులో ధ్యానం దేవుడి గురించి కాదు... అతనెందుకు? నాఎదట కనిపిస్తోన్న ఈ మను షులికి నామీద లేనిజాలి, ఎక్కడ కనిపించని ఆ దేవుడెవడికో వుంటుందా? నేన్నమ్మను!!

నా ఆలోచన, నా ప్రార్థన, నా విన్నపం, నా వేడికోలు అన్నీ, మనుషుల్లారా! మీకే!! వినండి!! నా పలుకు మీ పలుకు కాకపోయినా, నా మనసు మీ మనసుని తట్టొచ్చు!!

నేనెలాగూ ఛస్తున్నాను! కాస్సేట్లో నన్ను ఎలాగూ చంపేస్తారు మీరు!! అయితే నన్నూ, నావాళ్ళన్ని మీరు ఛంపుతున్నారనీ, మీ 'తిండిగా. మమ్మల్ని చేసుకుంటున్నారని నేను మీమీద నిందలు వెయ్యను!! ఇందాకే మా వాళ్ళకి చెప్పాను గదా! మమ్మల్ని తిండానికే మీరూ, మీచేత తినబడడానికే మేం అనీ!!

కనక....నా ప్రార్ధన ఒక్కటే!

మీలో, మాలోలేని వుద్రేకా లెన్నోవున్నా యంటారు! ఆగ్రహం, దౌర్జన్యం, అహింసా, అసూయా ఇలాంటి ఎన్నో బలహీనతలూ, అవగుణాలూ వున్నాయిట!! ఇది నాకెలా తెలిసిందని అడక్కండి! నాకు మీ మాటలు విని గ్రహించే జ్ఞానం లేకపోవచ్చు! కాని మీ చేష్టల్ని, చర్యన్ని చూసే కళ్ళున్నాయ్! అవి నా కంతా చెప్పేయి మీ గురించి!

నేను కోరేది ఏమిటంటే—మమ్మల్ని, మీ ఆహారంగా తీసుకున్న మీరు, మా జాతి సాధుత్వాన్ని కూడా పరిగ్రహించండి! మా శరీరాలతోపాటు, మా స్వభావాల్ని, మా అల వాట్లని, మా జీవన విధానాన్ని కూడా స్వీకరించండి!!

అంతే! అదే నేను కోరేది!

ఇంతకన్నా ఇంకేం చెప్ప....అదిగో.... నా వొంతొచ్చేసింది.......... అయిపోయింది నా.... □


# వి౹ ్వభారతి విద్యానికేతన్

## గుడివాడ

( సం॥లు వరుసగా మెట్రిక్ పరీక్షలలో
1 0% ఫలితములు పొందుటయేగాక
% ఫస్టు క్లాసులు సంపాదించుటయే విశిష్టత.

నర్సరీనుండి 0 వ తరగతివరకు బాలబాలికలకు విద్యాబోధన కలదు.

బాల౹ లికలకు సకల సౌకర్యములు కలిగిన హాస్టల్సు కలవు.

అం శాఖా డైరక్టరు: Sri. S. P. RAGLAND, M.A.,L.T.,

(35 సం॥లు ప్ర ఖ కాలేజీలకు ప్రిన్సిపాల్ గా, యూనివర్శిటీలలో ఆంగ్లపండితులుగా చేసి రిటైర్ అం 3)

వేమూరి రామకృష్ణ య్య, B. A., B.ED.,
ప్రధానోపా ్యాయులు

పి. శ్రీమన్నారాయణ,
వ్యవస్థాపకులు & ప్రిన్సిపాల్.